అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
మంగళవారం 15, ఏప్రిల్ 2025 | సంపుటి :02 | సంచిక :58 | పేజీలు :04

## సరస్వతీ పుష్కర్ యాప్ ప్రారంభోత్సవం



హైదరాబాద్‌లో ఆవిష్కరించిన మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ

4లో..

## సీఎం రేవంత్‌కు తప్పిన ప్రమాదం

- హోటల్ లిఫ్ట్‌లో సాంకేతిక సమస్య
- అధికారులు, సిబ్బంది అప్రమత్తం
- అనంతరం మరో లిఫ్ట్‌లో తరలింపు



3లో..

# హైకమాండ్‌కు వార్నింగ్



- కాంగ్రెస్‌లో ముదురుతున్న పదవుల పంచాయితీ
- మొన్న మల్‌రెడ్డి రంగారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి..
- నిన్న ప్రేమ్‌సాగర్ రావు, వివేక్..
- తాజాగా జీవన్‌రెడ్డి ధిక్కార స్వరం
- సొంత పార్టీ నేతలపైనే తీవ్ర ఆరోపణలు
- పదవులకు అడ్డుపడుతున్నారంటూ విమర్శలు
- అసమ్మతి నేతలపై రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం
- సీఎల్పీ భేటీలో ఎమ్మెల్యేలపై సీఎం సీరియస్
- అధికార పార్టీలో కాకరేపుతున్న పరిణామాలు

2లో..

తెలంగాణ కేబినెట్ విస్తరణపై ఇప్పటికే కసరత్తు పూర్తయినప్పటికీ తమకు పదవి కావాలంటే తమకు కావాలంటూ కొందరు నేతలు నిరసన గళం వినిపిస్తున్నారు. పదవులపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతుండటంతో మరికొందరు క్రమంగా స్వరం పెంచుతున్నారు. అడ్డు పడుతున్నారంటూ సొంత పార్టీ నేతలపైనే బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికే మల్‌రెడ్డి రంగారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ప్రేమ్ సాగర్‌రావు, వివేక్ అధిష్టానంపై అసంతృప్తి వ్యక్తం చేయగా.. తాజాగా ఇవాళ మరో సీనియర్ నేత జీవన్‌రెడ్డి సైతం సంచలన వ్యాఖ్యలు చేశారు. అసమ్మ తి నేతలు హైకమాండ్‌కు అల్టిమేటం జారీ చేస్తుండటంతో సీఎం రేవంత్‌రెడ్డి రంగంలోకి దిగారు. అసమ్మ తి నేతల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. గీత దాటితే వేటు తప్పదంటూ ఘాటుగా హెచ్చరించారు. కాగా.. వరుసగా చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు కాంగ్రెస్‌లో కాకరేపుతున్నాయి.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి



## కొండంత భరోసా..

ప్రజల నుంచి వినతులు స్వీకరించిన కొండా మురళి

5లో..

## సెంట్రల్ జైలు కలిపింది

- ఎండు గంజాయి స్మగ్లింగ్ ముఠా ఆటకట్టు
- ముగ్గురు నిందితుల అరెస్ట్.. పరారీలో ఏడుగురు
- రూ. 30 లక్షల విలువైన ఎండు గంజాయి, హాషీష్ ఆయిల్ స్వాధీనం

5లో..





# కొత్తలొల్లి

దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మె ల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి కామెంట్స్ తెలంగాణలో ప్రకంపణలు సృష్టిస్తున్నాయి. కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాన్ని పడగొట్టాలంటున్నారని నిన్న కొత్త ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అవసరమైతే కాంగ్రెస్‌కు చెందిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని, అందుకు అయ్యే ఖర్చును వారు భరిస్తామని చెబుతున్నారని పొలిటికల్ బాంబ్ పేల్చారు. దీంతో కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. నిజంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయా ? అనే చర్చ కూడా రాజకీయవర్గాల్లో మొదలైంది. – అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- రాజకీయ వర్గాల్లోనూ హాట్ డిస్కషన్
- తీవ్రంగా మండిపడుతున్న మంత్రులు.. అధికార పార్టీ నేతలు
- కేసీఆర్ సూచన మేరకే ఆయన మాట్లాడారని ఫైర్..

4లో..

- ప్రభుత్వాన్ని నిజంగానే పడగొడుతారా ?
- కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యల్లో మర్మమేంటి ?
- దుమారం రేపుతున్న బీఆర్ఎస్ ఎమ్మె ల్యే కామెంట్స్




## అధ్యక్ష పీఠంపై మళ్లీ రవిచంద్ర..

- మహబూబాబాద్ జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మరోసారి ఏకగ్రీవ ఎన్నిక
- ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కృష్ణమూర్తి..

4లో..



## లారీ ఢీకొని బాలుడి మృతి..

- చెన్నారావుపేట మండలం పుల్లయ్యబోడుతండా వద్ద సంఘటన
- లారీ డ్రైవర్ ను చితకబాదిన తండావాసులు.



2లో..

## జిల్లాలో అమల్లోకి భూభారతి..

5లో..

- నూతన చట్టం మార్గదర్శకాలపై అవగాహన
- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

మంగళవారం
15.04.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక




# హైకమాండ్ కు వార్నింగ్

- కాంగ్రెస్‌లో ముదురుతున్న పదవుల పంచాయితీ
- మొన్న మల్‌రెడ్డి రంగారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి..
- నిన్న ప్రేమ్‌సాగర్ రావు, వివేక్..
- తాజాగా జీవన్‌రెడ్డి ధిక్కార స్వరం
- సొంత పార్టీ నేతలపైనే తీవ్ర ఆరోపణలు
- పదవులకు అడ్డుపడుతున్నారంటూ విమర్శలు
- అసమ్మతి నేతలపై రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం
- సీఎల్పీ భేటీలో ఎమ్మెల్యేలపై సీఎం సీరియస్
- అధికార పార్టీలో కాకరేపుతున్న పరిణామాలు

**అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి:**

తెలంగాణ కేబినెట్ విస్తరణపై ఇప్పటికే కసరత్తు పూర్తయినప్పటికీ తమకు పదవి కావాలంటే తమకు కావాలంటూ కొందరు నేతలు నిరసన గళం వినిపిస్తున్నారు. పదవులపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతుండటంతో మరికొందరు క్రమంగా స్వరం పెంచుతున్నారు. అడ్డు పడుతున్నారంటూ సొంత పార్టీ నేతలపైనే బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికే మల్‌రెడ్డి రంగారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ప్రేమ్ సాగర్‌రావు, వివేక్ అధిష్టానంపై అసంతృప్తి వ్యక్తం చేయగా.. తాజాగా ఇవాళ మరో సీనియర్ నేత జీవన్‌రెడ్డి సైతం సంచలన వ్యాఖ్యలు చేశారు. అసమ్మతి నేతలు హైకమాండ్‌కు అల్టిమేటం జారీ చేస్తుండటంతో సీఎం రేవంత్‌రెడ్డి రంగంలోకి దిగారు. అసమ్మతి నేతల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. గీత దాటితే వేటు తప్పదంటూ ఘాటుగా హెచ్చరించారు. కాగా.. వరుసగా చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు కాంగ్రెస్‌లో కాకరేపుతున్నాయి.

## గీత దాటితే వేటు తప్పదు..

పార్టీ గీత దాటితే వేటు తప్పదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. పార్టీ, ప్రభుత్వం ప్రతిష్ట పెంచేలా పని చేయాలని సూచించారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని స్పష్టం చేశారు. హైదరాబాద్ నోవాటెల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఇవాళ కాంగ్రెస్ శాసనాసభా పక్ష సమావేశం జరిగింది. పీసీసీ ఛీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌తోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా హాజరయ్యారు. ప్రజాప్రతినిధులకు పలు అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి... కొందరు నేతల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గీత దాటి మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని రేవంత్ ఘాటుగా హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమకు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలలని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు.

## కాంగ్రెస్ మాటిచ్చింది : రాజగోపాల్ రెడ్డి



మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కానీ నా మంత్రి పదవి విషయంలో కొందరు రాజకీయాలు చేస్తున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మహాభారతంలో ధర్మరాజులాగా వ్యవహరించాల్సిన జానారెడ్డి వంటి వారు ప్రస్తుతం ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నా మంత్రి పదవి విషయంలో జానారెడ్డి అడ్డుతగలడం బాధగా ఉందన్నారు. ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్, మహబూబ్నగర్ జిల్లాల్లో పార్లమెంట్ సీట్లను గెలిపించే బాధ్యతను మంత్రులకు ఇస్తే, భువనగిరికి మాత్రం ఎమ్మెల్యేనైనా తనను ఇంఛార్జ్గా పెట్టారని రాజగోపాల్ గుర్తుచేశారు. భువనగిరి ఎంపీ సీటును గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తానని పార్టీ హామీ ఇచ్చిందన్నారు.

## రాజీనామాకు రెడీ : మల్ రెడ్డి




మంత్రివర్గంలో స్థానం కల్పించకపోతే రాజీనామా చేస్తానని బాహాటంగా తన నిర్ణయాన్ని ప్రకటించారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి. మంత్రివర్గ విస్తరణలో తమ సామాజికవర్గమే అడ్డనుకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల అభ్యర్థిని నిలిపి గెలిపించుకుని తీసుకువస్తానని.. ఆయనకైనా మంత్రివర్గంలో స్థానం ఇవ్వాలని ఇప్పటికే మల్‌రెడ్డి కోరారు. ఈక్రమంలోనే సీనియర్ నేత జానారెడ్డి సైతం హైకమాండ్‌కు లేఖ రాయడం తెలిసిందే. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన నేతలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు కేసీ వేణుగోపాల్‌ను కూడా జానారెడ్డి లేఖలో కోరారు.

## జానారెడ్డి నాకంటే జూనియర్ : జీవన్ రెడ్డి




కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఇవాళ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌లో వీహెచ్ తర్వాత తానే సీనియర్ అని చెప్పుకొచ్చారు. తన తర్వాత 4 ఏండ్లకు జానారెడ్డి పార్టీలోకి వచ్చారని అన్నారు. తాను పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. కాంగ్రెస్‌ను వీడేదిలేదని, అధిష్టానం తనకు ఎలాంటి న్యాయం చేస్తుందో వేచి చూస్తున్నానని అన్నారు. పార్టీలో తన స్థానం ఏంటనే బాధ మాత్రం ఉందన్నారు.

## గొంతు కోసేందుకు ప్రయత్నం: ప్రేమ్ సాగర్ రావు



మంత్రివర్గ విస్తరణపై మంచిర్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ పునర్వ్యస్థీకరణలో తనకు మంత్రి పదవి రాకపోతే సహించేది లేదని తేల్చిచెప్పారు. పదేళ్లపాటు పార్టీని కాపాడుకుంటే ఇదేనా మీరెచ్చే గౌరవం, పార్టీలు మారి తిరిగి వచ్చిన నేతలకు పదవులు ఎలా ఇస్తారని హైకమాండ్‌ను ప్రశ్నించారు. తన గొంతు కోసేందుకు ఒక కుటుంబం ప్రయత్నిస్తోందని పరోక్షంగా వివేక్‌ను ఉద్దేశించి సంచలన ఆరోపణలు చేశారు. తనను అణగదొక్కే ప్రయత్నాలను సహించేది లేదని హెచ్చరించారు.

## బీజేపీలో ఉంటే కేంద్ర మంత్రిని: వివేక్



మంచిర్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్. తాను కాంగ్రెస్‌లోకి స్వతహాగా రాలేదని, పార్టీ బలోపేతం కోసం సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ ఆహ్వానిస్తేనే వెళ్లానన్నారు. బీజేపీలో ఉండి ఉంటే తాను కేంద్ర మంత్రిని అయ్యేవాడినని అన్నారు.

# లారీ ఢీ: బాలుడి మృతి

- పుల్లయ్య బోడు తండా వద్ద ఘటన
- లారీ డ్రైవర్ ను చితకబాదిన తండావాసులు



అక్షర దర్బార్, చెన్నారావుపేట, : లారీ ఢీ కొట్టడంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండలంలోని పుల్లయ్య బోడు తండా గ్రామం వద్ద మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన భూక్య వెంకన్న–జ్యోతి దంపతుల కుమారుడు అనిల్ (9) అయోధ్యాపురం ప్రభుత్వ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాడు. వీరి ఇల్లు పుల్లయ్యబోడు తండా ప్రధాన రహదారి పక్కనే ఉంది. మంగళవారం మధ్యాహ్నం గూడూరు మండలం అయోధ్యాపురం క్రషర్ మిల్లు నుండి లారీ నెక్కొండ వైపు వెళుతుంది. పుల్లయ్యబోడు తండా సమీపంలోకి రాగానే ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన ఉన్న బాలుడు అనిల్ ను వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో బాలుడి తల నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో ఆగ్రహించిన తండావాసులు లారీని ఆపి డ్రైవర్ ను చితక బాదారు. విషయం తెలుసుకున్న ఎస్సై రాజేష్ రెడ్డి సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన లారీ డ్రైవర్ ను ఆస్పత్రికి తరలించారు. అప్పటిదాకా అల్లారు ముద్దుగా కండ్ల ముందే కదలాడిన కన్న కొడుకు విగత జీవిగా పడి ఉండడంతో తల్లిదండ్రుల రోదన స్థానికులను కంటతడి పెట్టించింది. బాలుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

# హత్యకేసులో నిందితుడికి జీవిత ఖైదు



అక్షర దర్బార్, కాటారం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా సీతానాగారం గ్రామానికి చెందిన సంగిశెట్టి కిశోర్ (22)అనే వ్యక్తి భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బ్రహ్మణపల్లి ఇసుక క్వారీలో సూపర్ వైజర్ గా పని చేస్తున్నాడు. 2018లో కిషోర్ స్నేహితుడు ఇసుక క్వారీ ఇంచార్జి విజయనగరం జిల్లాకు చెందిన చోడవరపు నర్సింహమూర్తి మహాదేవపూర్ మండలం ఎడవల్లి గ్రామానికి చెందిన గోగుల లలితను ప్రేమ వివాహం చేసుకోవడానికి విజయనగరం తీసుకుపోయాడు. అందుకు నర్సింహమూర్తి స్నేహితుడు కిశోర్ సహకరించాడనే కోపంతో సదరు యువతి తమ్ముడు గోగుల విజయ్ ఇసుక క్వారీ వద్ద ఉన్న కిశోర్ పై గొడ్డలితో దాడి చేసి నరికి చంపాడు. మృతుడి తండ్రి సంగిశెట్టి దుర్గారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్సై దేశిని విజయ్ కుమార్ నిందితుడిపై హత్య కేసు నమోదు చేయగా మహాదేవ్ పూర్ సీఐ రంజిత్ కుమార్ నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఆ తర్వాత సీఐగా వచ్చిన అంబటి నర్సయ్య నిందితుడిపై సరైన సాక్షాదారాలతో చార్జిషీట్ ఫైల్ చేసి కోర్టులో లైజన్ ఆఫీసర్ గాండ్ల వెంకన్న ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుళ్లు వినోద్,రమేష్ సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ వాదనలు వినిపించారు. ఈ నేపథ్యంలో నిందితుడిపై నేరం రుజువు కావడంతో భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నారాయణబాబు నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

# సెంట్రల్ జైలు కలిపింది

- ఎండు గంజాయి స్మగ్లింగ్ ముఠా ఆటకట్టు
- ముగ్గురు నిందితుల అరెస్ట్.. పరారీలో ఏడుగురు
- రూ. 30 లక్షల విలువైన ఎండు గంజాయి, హాశీష్ ఆయిల్ స్వాధీనం




అక్షరదర్బార్, హన్మకొండ: రూ. 30 లక్షల విలువైన ఎండు గంజాయి, హాశీష్ ఆయిల్‌తో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను హన్మకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. హన్మకొండకు చెందిన కోటగిరి సాయి వినయ్, ములుగు జిల్లాకు చెందిన లావుడియా రవీందర్, మానుకోట జిల్లాకు చెందిన గుగులోత్ హరి సింగ్ అరెస్టైన వారిలో ఉన్నారు. మరో ఏడుగురు హరి, కబీర్ సింగ్, రామ్మూర్తి , భూక్యా వినోద్, కుశాల్, హరీష్, జైసింహ పరారీలో ఉన్నారు. నిందితుల నుంచి 10 కిలోల ఎండు గంజాయి (దీని విలువ రూ. 5 లక్షలు), 2 కిలోల హాశీష్ ఆయిల్ ( విలువ రూ. 25 లక్షలు) మూడు సెల్ ఫోన్లు, రాయల్ ఎన్ఫీల్డ్ మోటర్ సైకిల్, బజాజ్ ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హన్మకొండ ఎస్సై పరుశురాములు రెడ్డికాలనీ ఏరియాలో పెట్రోలింగ్ చేస్తుండగా  నిందితులు పట్టుబడ్డారు. అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది. హన్మకొండ రెడ్డికాలనీకి చెందిన కోటగిరి సాయి వినయ్ 2023లో స్నేహితుడు వరుణ్‌తో కలిసి ఆంధ్ర మారేడుమిల్లి టూర్‌కి వెళ్లి గంజాయి తీసుకొని తిరిగి వస్తుండగా డొంకరాయి పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపారు. జైలులో లావుడియా రవీందర్ పరిచయం అయ్యాడు. అలాగే గణేష్ నిమజ్జనంలో గొడవ జరగ్గా హన్మకొండ పోలీస్ స్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదు కాగా ఖమ్మం సెంట్రల్ జైలుకు పంపారు. అప్పుడు జైలులో హరి, కబీర్ సింగ్ తో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయంతోనే 12 కిలోల ఎండు గంజాయిని ఇటీవల నగరానికి తీసుకొచ్చి ఇంట్లో దాచిపెట్టాడు. హైదరాబాద్‌కి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు.

## నిరుద్యోగులకు వరం

# 'డీట్' యాప్

అక్షరదర్బార్, భూపాలపల్లి క్రైమ్: అరచేతిలో అంతర్జాలం చేరువైన నేటి తరుణంలో స్మార్ట్ ఫోన్ అందుబాటులోకి రాగా.. యాప్ లు పెద్ద సంఖ్యలో అందుబాటులోకి వస్తున్నాయి. ఈ క్రమంలో నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా గత ఏడాది ఒక యాప్ ను నిర్మించింది. దాని పేరే "డీట్" యాప్. ఇది 'అక్షరదర్బార్' పాఠకుల కోసం అందిస్తున్న స్పెషల్. తెలంగాణలోని నిరుద్యోగ యువతీ యువకుల కోసం రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది పదవ తరగతి మొదలుకొని ఇంటర్, డిగ్రీ, పీజీ వంటి చదువులు పూర్తిచేసిన వారికి ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల్లో ఏ శాఖలో, ఏ రంగంలో ఎన్ని ఉద్యోగాలు వెలువడ్డాయో వారి విద్యార్హత, అనుభవంతో ఉద్యోగం పొందేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం డీఈఈటీ (డిజిటల్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ) యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. తాజాగా దీనికి ఏఐ (కృత్రిమ మేధ) సాంకేతికతను జోడించింది. దీంతో సులభంగా నిరుద్యోగులు ఉపయోగించుకునే వీలు కలిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదోతరగతి నుంచి పీజీ, ఇంజినీరింగ్ చేసిన వారు దాదాపు లక్ష మందికి పైగా.. వీరిలో అత్యదికంగా నిరుద్యోగులు ఖాళీగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించి ప్రత్యామ్నాయంగా ఈ యాప్ ను డెవలప్ చేసింది. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు భావించారు

### నమోదు ఇలా..:

గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాప్ డౌన్ లోడ్ చేసి, సైన్‌అప్ మీద క్లిక్ చేయాలి. తరువాత అభ్యర్థి పేరు, చరవాణి సంఖ్య, విద్యా ర్హత, పూర్వ అనుభవం, ఉద్యో గరకం, ఏమైనా నైపుణ్యాలు, పుట్టినరోజు, ఎంత ఆదాయం ఆశిస్తున్నారు.? తదితర వివ రాలను నమోదు చేసుకోవాలి. ఈ ప్రక్రియ ముగిశాక, విద్యా ర్హత నకళ్లను అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. పూర్తయితే చదువుకు తగ్గ ట్లుగా ఉద్యోగం వివరాలు కని పిస్తాయి. నోటిఫికేషన్ రూపం లోనూ వస్తాయి

### - యాప్ లోని ఐచ్ఛికాలు

నిరుద్యోగులు ఎవరైనా తమ రిజ్యూమ్ చేసుకోడానికి రాకపోతే కృత్రిమ మేధతో కూడిన ఈ యాప్ లో వివరాలు పొందుపరిచి తయారు చేసుకొని సులభంగా తయారుచేసి అందుబాటులోకి తీసుకువచ్చారు. ఔత్సాహిక నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# గిరిజన బాలికల పాఠశాలను తరలించొద్దు

### - ములుగు జిల్లా కలెక్టర్ కు వినతి



అక్షరదర్బార్, నూగూరువెంకటాపురం: నూగూరు వెంకటాపురం మండలానికి మంజూరైన గిరిజన గురుకుల బాలికల పాఠశాలను ములుగు  వెంకటాపూర్ కు తరలించకుండా నూగూరు వెంకటాపురంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పూనేం రామచంద్రరావు కలెక్టర్ దివాకర టీఎస్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ 2023  అక్టోబర్ నెలలో వెంకటాపురం మండలానికి ఆదివాసి విద్యార్థుల కోసం తెలంగాణ ప్రభుత్వం గిరిజన గురుకుల బాలికల పాఠశాలను, కళాశాలను మంజూరు చేస్తే వెంకటాపురం మండలంలో గురుకుల పాఠశాలను నిర్వహించేందుకు భవనాలు లేనందున వాజేడు మండలంలో ప్రస్తుతానికి గురుకుల పాఠశాలను తాత్కాలిక భవనంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరిజన గురుకుల బాలికల పాఠశాలను నూగూరువెంకటాపురం మండలానికి చెందినది కాదని ములుగు వెంకటాపూర్ మండలానికి చెందిన కొందరు అధికారులు ఆ పాఠశాలను తరలించే ప్రయత్నం చేస్తున్నారని, జీవో కాపీలో వెంకటాపురం వాజేడు మండలం అని ఉన్నప్పటికీ అధికారులు తరలించే ప్రయత్నం చేస్తున్నట్లు  వాపోయారు. వెంకటాపురం మండలంలోని రామచంద్రాపురం గ్రామ శివారులో గురుకుల పాఠశాలకు సుమారు 6 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి నూతన భవనాలు నిర్మించుటకు సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిక పంపించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో తక్షణమే అధికారులు స్పందించి వెంకటాపురం మండలానికి మంజూరైన తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాల, కళాశాల కోసం రామచంద్రపురం గ్రామంలో భవన నిర్మాణ పనులకోసం నిధులు కేటాయించాలని కలెక్టర్ ని  కోరినట్లు తెలిపారు.

# జిల్లాలో అమల్లోకి భూభారతి..

- నూతన చట్టం మార్గదర్శకాలపై అవగాహన
- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య




అక్షరదర్బార్, హనుమకొండ : ధరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం జిల్లాలో అమల్లోకి వచ్చిందని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో భూభారతి చట్టానికి సంబంధించిన మార్గదర్శకాలపై జిల్లాలోని తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూ విభాగం సూపరింటెండెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన చట్టంలో కల్పించిన హక్కులు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డులు, తదితరాంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ నారాయణ, రాథోడ్ రమేష్ వివరించారు.

# కొండంత భరోసా..

### ప్రజల నుంచి వినతులు స్వీకరించిన కొండా మురళి

అక్షరదర్బార్, హనుమకొండ: ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. రాంనగర్‌లోని నివాసంలో మంగళవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అన్ని వేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కొండా మురళి ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించారు. ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని కార్యకర్తలకు, నాయకులకు ఏ ఆపద వచ్చినా కొండా దంపతులు కంటికి  రెప్పలా కాపాడుకుంటామని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు వారికి భరోసానిచ్చారు.



Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA  RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



## ఎన్ సీసీతో క్రమశిక్షణ పెంపొందుతుంది

- బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట రూరల్ : ఎన్సీసీలో చేరడం వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తితో పాటు భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ అంద్యు రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని లక్నేపల్లి బిట్స్ పాఠశాలలో ఎన్సీసీలో రెండేళ్లు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ముఖ్య అతిథిగా బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఎన్సీసీ విద్యార్థులకు ఉద్యోగ భవిష్యత్తు ఉంటుందన్నారు. మొత్తం 49 మంది విద్యార్థులు ట్రైనింగ్ పూర్తి చేసుకోగా ఇందులో 40 మంది ఏ గ్రేడ్, 9 మంది విద్యార్థులు బి గ్రేడ్ సర్టిఫికెట్లు పొందారు. కార్యక్రమంలో బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్, పదవ బటాలియన్ వరంగల్ అధికారులు హవల్దార్ నిఖేష్, హవల్దార్ సంతోష్, ఎన్.సి.సి. థర్డ్ ఆఫీసర్ ఎం.డి. రియాజుద్దీన్, పి.ఇ.టి. భవానీ చంద్, పార్వతి, ప్రదీప్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు అండగా గులాబీ జెండా..



అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ ప్రజలకు అండగా గులాబీ జెండా ఉంటుందని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, పరకాల మాజీ ఎంపీటీసీ చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి అన్నారు. తెలంగాణ లో కేసీఆర్ పాలన కోసం కోట్ల మంది తెలంగాణ ప్ర జలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 27 న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు పరకాల పట్ట ణం నుండి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

## సరస్వతీ పుష్కర్ యాప్ ప్రారంభం

అక్షరదర్బార్, హైదరాబాద్: కాళేశ్వరంలో వచ్చే నెలలో జరిగే సరస్వతీ పుష్కరాలకు సంబంధించి మరింత విస్తృత ప్రచారం కల్పించేందుకు రూపొందించిన మొబైల్ యాప్‌ను మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. యాప్ ద్వారా కాళేశ్వరంలో జరిగే సరస్వతీ పుష్కరాల గురించి సమగ్రమైన సమాచారం పొందవచ్చన్నారు. పండుగ తేదీలు, ప్రయాణ మార్గదర్శకాలు, సమీప ప్రాంతాల వివరాలతోపాటు ఇతర ముఖ్యమైన సమాచారం ఈ యాప్ లో అందుబాటులో ఉంటుందన్నారు. కాగా.. మే 15 నుండి 26 వరకు సరస్వతీ పుష్కరాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది.

# కొత్త లొల్లి!?





- ప్రభుత్వాన్ని నిజంగానే పడగొడుతారా ?
- కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యల్లో మర్మమేంటి ?
- దుమారం రేపుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే కామెంట్స్
- రాజకీయ వర్గాల్లోనూ హాట్ డిస్కషన్
- తీవ్రంగా మండిపడుతున్న మంత్రులు.. అధికార పార్టీ నేతలు
- కేసీఆర్ సూచన మేరకే ఆయన మాట్లాడారని ఫైర్..

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి కామెంట్స్ తెలంగాణలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాన్ని పడగొట్టాలంటున్నారని నిన్న కొత్త ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అవసరమైతే కాంగ్రెస్‌కు చెందిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని, అందుకు అయ్యే ఖర్చును వారు భరిస్తామని చెబుతున్నారని పొలిటికల్ బాంబ్ పేల్చారు. దీంతో కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. నిజంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయా ? అనే చర్చ కూడా రాజకీయవర్గాల్లో మొదలైంది.

### పొంగులేటి, పొన్నం ఫైర్..

కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యల వెనక ఎవరున్నారనేది తెలియాల్సి ఉందని కొందరు కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వారం రోజుల నుంచే ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. అధికారదాహంతో బీఆర్ఎస్ కుట్రలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ భారతి తీసుకొచ్చామని కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆందోళన చెందుతున్నారని... భూములు కొల్లగొట్టినవారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. కేసీఆర్ ఆత్మ కొత్త ప్రభాకర్‌రెడ్డి అని... కేసీఆర్ సూచన మేరకే ఆయన మాట్లాడారని ఆరోపించారు. కేసీఆర్ అధికారంలోకి ఉన్నప్పుడు ఇతర పార్టీల ఎమ్మెల్యేలను పశువుల్లా కొన్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వంపై మొదటి నుంచి కుట్రలు జరుగుతున్నాయని అన్నారు.

### మాది ప్రజా ప్రభుత్వం..

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ... 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనతో విసుగుచెంది ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని అన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని చెప్పారు. కొత్త ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను ఆషామాషీగా చూడటం లేదని అన్నారు. దీని వెనక ఎవరున్నారో తేలాలని డిమాండ్ చేశారు. కొత్త ప్రభాకర్ రెడ్డికి లై డిటెక్టర్ గానీ నార్కో అనాలిసిస్ చేయించాలని అన్నారు. తద్వారా ప్రభుత్వాన్ని కూల్చాలని ఎవరూ అనుకుంటున్నారో... వారి వివరాలను సేకరించాలని కోరారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలను సీరియస్‌గా పరిగణించాలని అన్నారు. దోచుకున్న డబ్బుతో ప్రభుత్వాన్ని పడగొడతామని మాట్లాడుతున్నారని, దీనిని కుట్ర కోణంగా భావిస్తున్నామని తెలిపారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి పై కేసు బుక్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తానని చెప్పారు. ఇందులో కుట్రకోణం ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు సంక్షేమం అందుతుందనే బీఆర్ఎస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు.

## అధ్యక్ష పీఠంపై మళ్లీ రవిచంద్ర..

- మహబూబాబాద్ జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మరోసారి ఏకగ్రీవ ఎన్నిక
- ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కృష్ణమూర్తి



అక్షరదర్బార్, మానుకోట : మానుకోట జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పీఠం మళ్లీ డీవీస్ రవిచంద్రనే వరించింది. సుమారు దశాబ్దకాలంగా జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రవిచంద్ర కొనసాగుతున్నారు. మహబూబాబాద్‌లో జరిగిన జిల్లా సమావేశంలో తిరిగి ఏకగ్రీవంగా అధ్యక్ష పీఠాన్ని దక్కించుకున్నారు. సుమారు డెబ్బై మంది రైస్ మిల్లర్స్ పాల్గొన్న ఈ సమావేశంలో అధ్యక్షుడిగా డీవీస్ రవిచంద్ర ఎన్నిక కాగా, ప్రధాన కార్యదర్శిగా మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఓలం కృష్ణమూర్తి నియామకం అయ్యారు. కాగా.. తమ నియామకానికి సహకరించిన జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ బాధ్యులకు, సభ్యులకు జిల్లా అధ్యక్షుడు రవిచంద్ర ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే పూర్తి కార్యవర్గం ఏర్పాటు అవుతుందని తెలిపారు. వరుసగా మరోసారి ఏకగ్రీవంగా జిల్లా రైస్ మిలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన డీవీస్ రవిచంద్రను పలువురు అభినందించారు.

## కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష..

- బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి
- ఏప్రిల్ 27న గ్రామాల్లో గులాబీ జెండా ఎగరాలి
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

అక్షర దర్బార్, కాటారం :కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో ప్రజలు విసిగి పోతున్నారని కేసీఆర్ నాయకత్వమే ప్రజలకు శ్రీరామ రక్ష అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. మంగళవారం కాటారం మండల కేంద్రంలో మల్హర్, కాటారం, మహాముత్తారం, మహదేవ్ పూర్, పలిమెల మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులతో ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని సన్నాహక సమావేశం నిర్వహించి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దిశ నిర్దేశం చేశారు. అనంతరం బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 27న నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకు కాంగ్రెస్ పార్టీ అభాసుపాలవుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని అన్నారు.



# నూతన రెవెన్యూ చట్టంపై అవగాహన



- ఎల్లుండి నుంచి ఈనెల30 వరకు ప్రతి మండలంలో కార్యక్రమాలు
- షెడ్యూల్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు
- అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్

అక్షరదర్బార్, భూపాలపల్లి: భూ భారతి నూతన రెవెన్యూ చట్టం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో భూ మాత నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పనతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు అందచేయాలని సూచించారు. నూతన చట్టం ప్రకారం మాత్రమే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, సక్సేషన్లు, సాదా బైనామా చేయాలని తెలిపారు. ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద ములుగు, ఖమ్మం, నారాయణపేట, కామారెడ్డి జిల్లాల్లో ఒక్కొక్క మండలాన్ని ఎంపిక చేసిందని తెలిపారు.

**- అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు**

ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపికలో పూరెస్ట్ ఆఫ్ ది పూర్ కుటుంబాలను ఎంపిక చేయాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామం నుంచి లబ్ధిదారుల జాభితా తయారు చేయాలని, ఆ జాబితా ప్రకారం విచారణకు గెజిటెడ్ అధికారులను విచారణ అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. ప్రతి గెజిటెడ్ అధికారికి 200 మంది లబ్ధిదారుల జాబితా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి రోజు కనీసం 25 మంది లబ్ధిదారుల విచారణ చేపట్టి ఈ ప్రక్రియను 8 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీ వరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాభితా అందజేయాలని, 22 నుంచి 30 తేదీ వరకు ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హులను ఎంపిక చేయాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్లద్దాలు

**- అందజేసిన ఎస్పీ కిరణ్ ఖరే**

అక్షరదర్బార్, భూపాలపల్లిక్రైమ్: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సిబ్బందికి మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్లద్దాలు అందజేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో సిబ్బందికి కంటికి చల్లధనాన్ని ఇచ్చే కంటి అద్దాలను ఎస్పీ కిరణ్ ఖరే ప్రత్యేక చొరవతో తెప్పించి, సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అతినీల లోహిత కిరణాల వలన జబ్బులు వచ్చి అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉన్నందున, కంటి అద్దాలను సిబ్బందికి అందజేశామని, సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిబ్బందికి ఎలాంటి అవసరాలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ ఎ సంపత్ రావు, భూపాలపల్లి సీఐ డి నరేష్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.





# సీఎం రేవంత్ కు తప్పిన ప్రమాదం

- హోటల్ లిఫ్ట్ లో సాంకేతిక సమస్య
- అధికారులు, సిబ్బంది అప్రమత్తం
- అనంతరం మరో లిఫ్ట్ లో తరలింపు

అక్షరదర్బార్, హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. హైదరాబాద్‌లోని నోవాటెల్లో జరిగిన సీఎల్పీ సమావేశానికి వెళ్తున్న క్రమంలో హోటల్ లిఫ్ట్‌లో సాంకేతిక సమస్య ఏర్పడింది. సీఎం అందులోనే ఉండటంతో అందరూ టెన్షన్ పడ్డారు. ఓవర్ వెయిట్‌తో లిఫ్ట్ ఆగాల్సిన చోటుకంటే రెండు అడుగులు కిందకు దిగింది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి సహా అధికారులు, సిబ్బంది ఆందోళన చెందారు. ఏం జరుగుతుందో అర్థంకాక కాసేపు అయోమయానికి గురయ్యారు. అనంతరం పెద్ద ప్రమాదం ఏమీ లేదని తెలుసుకుని లిఫ్ట్ నుంచి బయటకు వచ్చేశారు. అనంతరం మరో లిఫ్ట్‌లో ముఖ్యమంత్రిని అధికారులు తరలించారు. పైఅంతస్తుకు వెళ్లే క్రమంలో 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో రేవంత్ రెడ్డితోపాటు 13 మంది ఎక్కారు. దీంతో లిఫ్ట్ ఉండాల్సిన స్థానం కంటే కిందికి కుంగిపోయింది. వెంటనే అలారం మోగడంతో అధికారులు, హోటల్ సిబ్బంది అప్రమత్తం అయ్యారు. హుటాహుటిన లిఫ్ట్ వద్దకు పరుగులు పెట్టారు. అనంతరం సీఎం సహా అందరినీ లిఫ్ట్ నుంచి బయటకు తీసుకువచ్చారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సీసీ రోడ్లు



అక్షర దర్బార్, ఆత్మకూర్ : ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో వేసిన సీసీ రోడ్లు కేంద్ర ప్రభుత్వ నిధులేనని బీజేపీ ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి తెలిపారు. గావ్ చలో అభియాన్ కార్యక్రమం గూడెప్పాడ్ గ్రామంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా నియోజకవర్గ కో కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మాజీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ముద్దెర గోపాల్, బూత్ అధ్యక్షులు సునీల్ రెడ్డి, కాడబోయిన సునీల్,లకిడి నాగరాజు, జిట్టా మధు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

- గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఫొటోతో కూడిన జ్ఞాపికల అందజేత

అక్షరదర్బార్, హనుమకొండ: నూతనంగా ఎన్నికైన హనుమకొండ జిల్లా, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ల అధ్యక్షులు పులి సత్యనారాయణ, వలుస సుధీర్, ప్రధాన కార్యదర్శులు కొత్త రవి, దండాపంతుల రమాకాంత్ లకు మంగళవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గం మంగళవారం ఘనంగా సన్మానించింది. శాలువాలు కప్పి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఫొటోతో కూడిన జ్ఞాపికలను అందజేసింది. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో నాలుగు స్థంబాల్లో భాగమైన జ్యుడీషియరీ, మీడియాలు ఒకదానికి ఒకటి సహకరించుకుంటూ సమాజానికి ఉపయోగపడేలా పనిచేస్తున్నాయని అన్నారు. నూతనంగా గెలుపొందిన బార్ నేతలను సన్మానించుకోవటం ద్వారా క్లబ్, బార్ ల గౌరవం మరింత ఇనుమడిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, వైస్ ప్రెసిడెంట్ బోడిగే శ్రీను, జాయింట్ సెక్రటరీలు సంపేట సుధాకర్, డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, సీనియర్ జర్నలిస్ట్ మక్దూం, యుగంధర్, ఉస్మాన్ పాషా, రవి, కొండ్రు దయాకర్, శామంతుల శ్రీనివాస్, శ్రీధర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

- హాజరైన పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి

అక్షర దర్బార్, పరకాల : రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం నడికూడ మండల వెంకటేశ్వర్లపల్లిలో, చౌటుపర్తి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఏఓ పోరిక జై సింగ్, ఏపీఎం రమాదేవి, మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, సమన్వయ కమిటీ సభ్యులు పెద్దబోయిన రవీందర్ యాదవ్, ఈర్ల చిన్ని, బొల్లె బిక్షపతి, పిఎసిఎస్ సెంటర్ ఇంచార్జ్ పెండ్యాల మహేందర్ రెడ్డి, సీఈవో చోటా మియా, పేగడ ఓం ప్రకాష్, సిసి కుమార స్వామి, మహిళా సంఘం సభ్యులు హరిత, స్వరూప, నవ్య శ్రీ, లక్ష్మి, మాధవి, ప్రసన్న, హైమ, రమ్య, తిరుమల, రైతులు తదితరులు పాల్గొన్నారు.

